# కాంగ్రెస్ పుట్టలో

2వ పేజీ కొరవ

భూషణమ్మ జెడ ఛైర్మన్‌గా వున్నప్పుడు కాంగ్రెస్ సభ్యులను టోకున కొని, జెడను హస్తగతం చేసుకున్న అనుభవం వుంది కాబట్టి, మునిసిపల్ కౌన్సిలర్లను సులభంగా బుట్టలో వేసుకోవచ్చునని భావించాడు. ఆ ప్రయత్నమే వికటించి ఇప్పుడు ఇరకాటంలో పడి పోయాడు.

చంద్రమోహన్‌రెడ్డి, వివేకానందరెడ్డి ఒకే తానులోని కోకల వంటి వారు. రాజకీయ జిత్తులమారి తనంలో ఎవరికీ వారు తీసిపోరు. కో ఆపరేటివ్ బ్యాంక్ రాజకీయం నుంచి వీరిద్దరి మధ్య ఈ క్రీడ నడుస్తున్నది. మంత్రి తన కౌన్సిలర్లకు ఎర వేశాడని తెలియగానే వివేకా కూడా పెట్టి తన పిల్లలను రెక్కల మాటున దాచుకున్నట్లు అందరిని గంప క్రింద కప్పి పెట్టేశాడు. ముల్లును ముల్లుతోనే తీయాలనే సిద్ధాంతం ప్రకారం తెలుగుదేశం కౌన్సిలర్లకు గాలం వేశాడు. టౌన్ రాజకీయం వివేకాకు కొట్టిన పిండి. దానితో ఒకే ఒక నెలలో ముగ్గురు తెలుగు కౌన్సిలర్లను తన ప్రక్కకు లాక్కున్నాడు. ఒకటవ వార్డు కౌన్సిలర్ విజయకుమారి, కాపువీధి వార్డు శమంతకమణి ఛైర్మన్ అంతేవాసులు. గత రెండేళ్ల నుంచి ఛైర్మన్ ఎక్కడ వుంటే వీరు కూడా అక్కడే వుండేవారు. ఆ సాన్నిహిత్యంతో ఛైర్మన్ సంపాదన పైన కూడా వీరికి అవగాహన ఏర్పడింది. రెండేళ్లలో నువ్వు ఇంత సంపాదించావు కదా, మాకు కూడా కొంత పంచ కూడదా అని అడగడం మొదలు పెట్టారు వీరిద్దరు. అయితే ఎక్కడైనా మామ గాని, వంగ తోట కాడ మాత్రం కాదన్న తత్వం ఛైర్మన్ గారిది. ఆమె వీరి ఒడిలో ఎర్ర ఏగాని రాల్చలేదు. ఆ మాట వివేకా చెవినపడింది. అంతే ఒడిసి పట్టేశాడు. ఛైర్మన్ దగ్గరుండే కంటే, వదలి వస్తేనే తమకు ధన లాభం అన్న వివేకాన్ని వారిలో కల్గించ కలిగాడు. మరొక కౌన్సిలర్ పద్మా రమణయ్యకు ఎన్నికల నాటి అప్పులు తీరలేదట; రమేష్‌రెడ్డి దగ్గర ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా లాభం కల్గలేదు; వివేకా ఆ వార్త విన్నాడు; తన వైపుకు లాగేశాడు.

44మంది కౌన్సిలర్లున్న మునిసిపాలిటీలో తెలుగుదేశానికి వుండేది 15మంది; అందులో నుంచి ఒకేసారి ముగ్గురు గోడ దూకేయడంతో పార్టీ బలహీనపడి పోయింది. ఈ నష్టానికి బాధ్యులెవరు అన్న ప్రశ్నకు - నేరమంతా మంత్రిదేనని తేల్చి చెప్పుతున్నారు

కొరవ 6వ పేజీలో




## ఉచిత వైద్య శిబిరం

**కీ॥శే॥ పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి గారి**

వర్థంతి సందర్భంగా 3.8.2002 తేదిన
N.B.K.R. ప్రభుత్వ ఆసుపత్రి - వాకాడులో
రోటరీ క్లబ్, గూడూరు వెస్ట్‌వారి ఆధ్వర్యంలో
ఉచిత నేత్ర వైద్య శిబిరం జరుపబడును.
కావున కంటి వ్యాధులు వున్నవారు
ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనగలరు

- నేదురుమల్లి పద్మనాభరెడ్డి
వాకాడు

## ఏడాది పాలనలో ఉదయగిరి మండల పరిషత్



శ్రీ పి.చెంచలబాబు యాదవ్
జిల్లా పరిషత్ ఛైర్మన్



శ్రీ జి.అనంతరాము
జిల్లా కలెక్టర్



శ్రీ కంభం విజయరామిరెడ్డి
ఎమ్మెల్యే ఉదయగిరి



శ్రీ షేక్ షబ్బీర్
మండలాధ్యక్షుడు, ఉదయగిరి



జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ పి.చెంచలబాబు యాదవ్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీ అనంతరాము గారు, ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కంభం విజయరామిరెడ్డి గారు, సి.ఇ.ఓ శ్రీ గిరీష్ గారి ఆధ్వర్యంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ద్వితీయ సంవత్సరంలో దిగ్విజయ యాత్ర చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతూ అభినందనలతో-

షేక్ షబ్బీర్, మండలాధ్యక్షుడు, ఉదయగిరి

★ EAS 70% శాతం నిధులు 8.70 లక్షలతో 11 పనులు పూర్తి. ★ 2.40లక్షల సాధారణ నిధులతో 5 అభివృద్ధి పనులు పూర్తి. ★ J.G.S పథకం క్రింద 11.99 లక్షలతో 47 అభివృద్ధి పనులు. ★ C.M.E.Y పథకం క్రింద 27 యూనిట్లు మంజూరు, 21 పనులు గ్రౌండింగ్. ★ 804 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం. ★ 740 గ్యాస్ కనెక్షన్లు పొదుపు మహిళలకు పంపిణీ. ★ బాల కార్మికుల నిర్మూలన కొరకు నాన్ రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్సు రెండు ఏర్పాటు. ★ డిపెప్ పథకం ద్వారా ఉదయగిరి నార్తు, వెంకట్రావుపల్లె (మెయిన్), వెంగళరావునగర్ (మెయిన్), నెలటూరు గ్రామాల్లో తరగతి గదులు మంజూరు. ★ ఉదయగిరి, కుర్రపల్లి, బి.సి. కాలనీలలో ప్రాథమిక పాఠశాలలు ప్రారంభం. ★ నాలుగు ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా మార్చు చేయుట. ★ 393 త్రాగునీటి బోర్లు, 11 PWS, NWS రక్షిత నీటి పథకాల ద్వారా మండల పరిధిలోని గ్రామాలలో నిరంతరం నీటి సరఫరాకు ఏర్పాట్లు.

వి.రఘునాథ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉదయగిరి

### అభినందనలతో

బడబాగ్ని సంజీవరాజు
మండల ఉపాధ్యక్షుడు

ముటుకుందు లక్ష్మీనారాయణమ్మ
అర్లపడియ ఎమ్పీటిసి సభ్యురాలు

అడుసుమల్లి వెంకటేశ్వర్లు
గండిపాళెం ఎమ్పీటిసి సభ్యుడు

మద్దిశెట్టి వెంకటేశ్వర్లు
తిరుమలాపురం ఎమ్పీటిసి సభ్యుడు

ఆర్మ్‌స్ట్రాంగ్ రాజు
ఉదయగిరి ఎమ్పీటిసి సభ్యుడు

కె.సుశీల
అప్పసముద్రం ఎమ్పీటిసి సభ్యురాలు

కంబాల వెంకటసుబ్బమ్మ
బండ్లగానిపల్లె ఎమ్పీటిసి సభ్యురాలు

గద్దం రామసుబ్బమ్మ
కొండాయపాళెం ఎమ్పీటిసి సభ్యురాలు

మరియు
సర్పంచ్‌లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.